అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



3లో

గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం...

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -156 శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# అండగా నిలుస్తాం

'భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల పేదలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వందేండ్లలో రాని వరద వచ్చింది. వరద పరిస్థితులు తలెత్తినప్పుడు సాధారణంగా అంతా సమసిపోయిన తర్వాత నాయకులు వస్తుంటారు.. కానీ వరదలు సంభవించిన వెంటనే మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్‌ను పంపి పరిస్థితిని అంచనా వేయించా. ఏరియల్ సర్వే చేసి ప్రాథమిక అంచనాకు వచ్చి తక్షణ సాయం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశా. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయడంతో ప్రాణనష్టం వాటిల్లకుండా చూడగలిగాం. వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ఎవరూ అధైర్య పడొద్దు అండగా నిలుస్తాం" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన -అధికారులకు ఆదేశాలు.. రైతులకు భరోసా

- శాశ్వత ప్రాతిపాదికన పనులు చేపడతాం
- పంట నష్టపరిహారం అందజేస్తాం
- ఇండ్లు నష్టపోయిన వారికి ప్రత్యేక కోటా
- సర్వస్వం కోల్పోయిన వారికీ పరిహారం
- కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి
- విపత్తుల వేళ అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి జిల్లా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి



**నిజామాబాద్ సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** గత నెల 28, 29 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. మొదట లింగంపేట్‌లో కొట్టుకుపోయిన బ్రిడ్జిని, వరదలతో నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న నష్టాన్ని**మిగతాది** 2లో...

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయమివ్వండి

ఎఫ్ఆర్‌బీఎం పరిధిని నుంచి తొలగించాలి


: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి



**న్యూఢిల్లీ సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్థిక సాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అందించే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను..**మిగతాది** 2లో...

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

- ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ పర్యటన
- ఆకస్మికంగా పర్యటనను రద్దు చేసుకున్న హెూంమంత్రి
- ఉపరాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ కారణంగా వాయిదా




కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆయన ఈ నెల 6న నగరానికి రావాల్సి ఉండగా, కొన్ని అత్యవసర కార్యక్రమాల కారణంగా ఈ పర్యటన వాయిదా పడినట్లు సమాచారం. ఉపరాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన పార్లమెంటు సభ్యులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయినట్టు తెలుస్తోంది. ఇదివరకే అమిత్ షా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వెలువడినప్పటికీ, చివరి క్షణంలో ఈ మార్పు చోటుచేసుకుంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఇది నిరాశ కలిగించింది.

# జాతీయ విపత్తుగా పరిగణించాలి

## కేంద్ర హౌంమంత్రి అమిత్‌షాకు భట్టి, తుమ్మల విజ్ఞప్తి

- రూ.5,018.72 కోట్లు నష్టంగా ప్రాథమిక అంచనా
- గత, ప్రస్తుత సాయం కింద రూ.16,732 కోట్లు తక్షణమే ఇవ్వాలి
- త్వరలోనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపుతాం : అమిత్‌షా



**న్యూఢిల్లీసెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, జాతీయ విపత్తుగా పరిగణించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. తాజా ప్రాథమిక అంచనా ప్రకారం%౫% రూ.5,018 కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. గత విపత్తు, తాజా ప్రకృతి విలయాన్ని పరిగణనలోకి తీసుకొని మొత్తం రూ.16,732 కోట్ల ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. అమిత్ షా నివాసంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో **మిగతాది** 2లో...

# బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి



- గవర్నర్లకు మూడు నెలల కాలపరిమితి చాలా ఎక్కువ
- సుప్రీంకోర్టుకు మూడు ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు వెల్లడి

న్యూఢిల్లీ : **సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** గవర్నర్లకు క్లియరెన్స్ కోసం పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు తెలిపాయి. బిల్లుల ఆమోదం కోసం ఏప్రిల్‌లో న్యాయస్థానం విధించిన మూడు నెలల కాలపరిమితి కూడా చాలా ఎక్కువేనని వివరించాయి. ఈ మేరకు పశ్చిమ బెంగాల్, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్ నరసింహ, జస్టిస్ ఎ.ఎస్ చందుర్కార్‌లతో కూడిన ధర్మాసనానికి వాదనలు వినిపించాయి.**మిగతాది** 2లో...

# జిఎస్‌టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు



న్యూఢిల్లీ **సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** జిఎస్‌టి సంస్కరణలతో దేశాభివృద్ధి అభివృద్ధి వేగంగా దూసుకువెళ్తుందని ప్రధాని మోడీ గురువారం అన్నా రు. దేశం సర్వతోముఖాభివృద్ధికి స్వావలంబనకు ము న్ముందు తీసుకునే సంస్కరణల శ్రేణి ఆగబోదని ప్రధాని అన్నారు.జాతీయఉపాధ్యాయు ల అవార్డు విజేతలతో సంభాషిస్తూ ప్రధాని పలు విషయాలను ప్రస్తావించారు. దీపావ ళి. ఛాత్ పండుగకు ముందే జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తామని స్వాతంత్ర దినోత్స వం నాడు ఎర్రకోట వేదికగా ఇచ్చిన మా టను నిలుపుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.**మిగతాది** 2లో...



# అన్నదాత ఆగ్రహం

## మన గ్రోమోర్‌పై దాడి

- యూరియా బస్తాలు ఎత్తుకెళ్లిన రైతులు
- రాళ్లతో షట్టర్లు ధ్వంసం, బోర్డు చించివేత
- మానుకోటలో ఉద్రిక్త పరిస్థితి
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోనూ యూరియా కష్టాలు

2లో.

# జాగృతిలో చీలిక

కవితపై తెలంగాణ జాగృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం

తెలంగాణను వ్యతిరేకించే శక్తులకు ఊతమిస్తున్నారని ఆగ్రహం



2లో.

# అండగా నిలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సీఎంకు వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్ కాలనీని సందర్శించి వరద ముంపునకు గురైన కుటుంబాలను కలిసి వారితో మాట్లాడారు.
అనంతరం సీఎం మాట్లాడుతూ.. వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. వరదలతో స్కూళ్లలో చదువుకునే పిల్లలు వారి పుస్తకాలు కోల్పోయారని.. కలెక్టర్ తన ఫండ్స్ కింద తక్షణసాయంగా నిధులు కేటాయించాలన్నారు. స్థానికంగా దాతల సాయం కూడా తీసుకోవాలని సూచించారు. కామారెడ్డిలో బీడీ పరిశ్రమ, ఫార్మా కంపెనీలకు ప్రసిద్ధని, అలాంటి వారిని గుర్తించి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి ఒక రోజు సమావేశం నిర్వహించి వారి నుంచి సాయం పొందాలని సూచించారు.

**కొడంగల్ స్థాయిలో కామారెడ్డి అభివృద్ధి..**
కామారెడ్డి నియోజకవర్గాన్ని సైతం కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయించే బాధ్యత తనదేనని సీఎం స్పష్టంచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండేందుకు తాను ముందుంటానని తెలిపారు. 103 సంవత్సరాల క్రితం రూ.23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని ధృడంగా నిలబడిందని అన్నారు. అధికారులతో సమీక్షించిన తర్వాత వరదసాయం ప్రకటిస్తామని భరోసా కల్పించారు. ఇండ్లు కోల్పోయిన వారికి విపత్తు కింద ప్రత్యేక కోటా ఉంటుందని, ఆ మేరకు ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

**అధికారుల సమీక్షలో తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు**
పర్యటన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణా చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలనా యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మతు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కాగా, వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల సాయాన్ని సీఎం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతారావు, భూపతిరెడ్డి, కాటిపల్లి రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆగ్రహం
# మన గ్రోమోర్‌పై దాడి



మహబూబాబాద్**సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**
అన్నదాత ఆగ్రహం కట్టలు తెగింది.. యూరియా బస్తాలు ఇవ్వకుండా వేధిస్తుండటంతో రైతులు ప్రతిఘటించారు. యూరియా బస్తాలు దాచిపెట్టి ఇతర రాష్ట్రాలకు, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలో రైతులు మన గ్రోమోర్ షాప్‌పై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసి గోదాం తాళాలు పగలగొట్టి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. ఇలాగే, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోనూ రైతులు రాస్తారోకోలు నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే..
మహబూబాబాద్‌లోని మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాప్ ముందు మూడు రోజులుగా రైతులు బార్లు తీరుతున్నారు. అయినా యాజమాన్యం యూరియా బస్తాలు ఇవ్వడం లేదు. పైగా రైతులు ఎక్కువగా ఉన్నారని షట్టర్లు వేసి, తాళాలు వేసి ఉంచారు. దాంతో ఆగ్రహించిన రైతులు రాళ్లతో గ్రోమోర్ షాప్‌పై దాడి చేశారు. షట్టర్లను ధ్వంసం చేశారు. బోర్డు చింపి, అద్దాలు పగలగొట్టారు. వందలాదిగా వచ్చిన మహిళా రైతులు రాళ్లతో దాడి చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు ప్రాణాలు అరచేతులో పెట్టుకుని దూరంగా పరిగెత్తారు. మరి కొంతమంది షాపు వెనుక నుంచి తలుపులు, తాళం పగలగొట్టి గోదాంలోకి జొరబడి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. పోలీసులు సైతం ఏమీ చేయలేకపోయారు. చెత్తాచెదారం, టైర్లు తీసుకొచ్చి షాప్ ఎదుట వేసి దగ్ధం చేశారు. రైతుల ఆగ్రహం చూసిన అధికారులు ఎవరూ సంఘటనా స్థలానికి రావడానికి సాహసించలేదు. రెండు రోజుల క్రితం మరిపెడ మండల కేంద్రంలో కూడా రైతులు దాడి చేసి పీఏసీఎస్ గోదాంలో ఉన్న ఎరువుల బస్తాలు ఎత్తుకెళ్లారు.

**పలు జిల్లాల్లోనూ యూరియా కష్టాలు..**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయం ఎదుట హుస్నాబాద్ హనుమకొండ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతులను పోలీసులు శాంతింపజేయడానికి ప్రయత్నించినా, వారు వెనక్కి తగ్గలేదు. జయశంకర్–భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో సొసైటీ వద్ద రైతులు బారులు తీరారు. కాటారం మండల కేంద్రంలోని క్రాంతికుమార్ ఫర్టిలైజర్ దుకాణం వద్ద యూరియా పంపిణీపై ఉద్రిక్తత నెలకొంది. 200 యూరియా బస్తాలు వచ్చినప్పటికీ, స్టాక్ లేదని యజమాని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము వద్ద తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి వేచి ఉన్నారు.
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో.. రైతులు భువనగిరి %–% చిట్యాల రోడ్డులోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైటాయించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని సహకార సంఘం వద్ద వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయింది.

**రాత్రి నుంచి క్యూలో..**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు బుధవారం రాత్రి నుంచి క్యూలో ఉండి అక్కడే పడుకున్నారు. ఉదయం టోకెన్లు లభిస్తాయనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. 420 బస్తాల యూరియా ఉంటే.. 1000 మంది రైతులు క్యూలో ఉన్నారు. అధికారులు టోకెన్లు అందించే సమయంలో తోపులాట జరగడంతో నిలిపివేశారు. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. చివరకు ముఖ్యమంత్రి బందోబస్తులో ఉన్న ఎస్ఐ లావణ్య వచ్చి.. రైతులను సముదాయించారు. పోలీసులతోనే టోకెన్లను పంపిణీ చేయించారు. మాచారెడ్డి(దోమకొండ) మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద, పాల్వంచ మండలంలోని, ఎల్పుగొండ గ్రామంలోని గోదాం వద్ద గురువారం పంపిణీ చేశారు.

# జాగృతిలో చీలిక

హైదరాబాద్ **సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ జాగృతి సంస్థలో చీలిక ఏ ర్పడింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కవిత పార్టీకి, ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేసిన 24 గంటలు తిరగకముందే ఆమెకు మరో షాక్ తగిలింది. ఆమె స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థ నిట్టనిలువునా చీలిపోయింది. అసలు జాగృతి తమదే అని, తమ వల్లనే ఇంతకాలం సంస్థ ఈ స్థాయికి ఎదిగిందని కవిత మొదటి నుంచి అత్యంత స న్నిహితంగా ఉన్నవాళ్లే ఎదురుతిరిగారు. ఈ మేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతిలో ఇంతకాలం కీలకంగా పనిచేసిన మేడే రాజీవ్ సాగర్, మఠం భిక్షపతి,రాజారాం యాదవ్, కొదారి శ్రీను సహా పలువురు ముఖ్య నేతలు ఎంఎల్‌సి కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.తాము కవితతో నడవడం లేదని ప్రకటించారు. తామంతా కెసిఆర్ వెంటే ఉన్నామని తేల్చిచెప్పారు. ఏళ్ల తరబడి జాగృతి కోసం పనిచేసిన తమతో కనీసం ఒక్కసారి కూడా మాట్లాడకుండా ఏకపక్షంగా కవిత తన సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. కవిత తీసుకున్న నిర్ణయం వల్ల తమ జీవితాలన్నీ రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు తామంతా బిఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ జాగృతిలో పని చేశామని చెప్పారు. తెలంగాణ జాగృతిపై కవితకు ఎంత హక్కు ఉందో తమకూ అంతే హక్కు ఉందని అన్నారు. అందువల్లనే తాము జాగృతి ఫోటో పెట్టుకుని మాట్లాడుతున్నామని తెలిపారు. తాము కూడా తెలంగాణ జాగృతి పేరుతోనే పని చేస్తామని, అయితే తామంతా కెసిఆర్ కోసం పని చేస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పని చేశామని మేడే రాజీవ్ సాగర్ తేల్చిచెప్పారు. 19 ఏండ్లు తమను అన్ని రకాల వినియోగించుకుని, ఇప్పుడు రోడ్డున పడేశారని ఎంఎల్‌సి కవితపై రాజీవ్ సాగర్ నిప్పులు చెరిగారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా కవిత మాట్లాడినప్పటి నుండి తాము తెలంగాణ జాగృతికి దూరం అయ్యామని తెలిపారు. కవిత లేఖ రాసినప్పటి నుండే కెసిఆర్‌కు ఆమె వ్యతిరేకం అయ్యారని, అప్పటి నుండే తాము జాగృతిని దూరం పెట్టామని చెప్పారు. జాగృతి నాయకులం ఎప్పుడూ కెసిఆర్ కోసమే పని చేస్తామని కెసిఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కవిత తీసుకున్న నిర్ణయాల వల్ల జాగృతి కోసం పని చేసిన ఎంతో మంది జీవితాలు ఏం అవ్వాలి..? అని ప్రశ్నించారు.
19 సంవత్సరాలు పని చేసిన వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి..? అని అడిగారు. కవిత సామాజిక న్యాయం అని అంటున్నారు.. ఆమెకు 2 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎంఎల్‌సి అవకాశాలు వచ్చాయని, కానీ కవిత వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా..? అని నిలదీశారు. తాము బిఆర్ఎస్ కోసం పని చేసే తెలంగాణ జాగృతి నాయకులం అని రాజీవ్ సాగర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా కెసిఆర్ కోసం, తెలంగాణ ప్రజల కోసం పని చేస్తామని తేల్చిచెప్పారు. కెసిఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. కెసిఆర్ కోసం, బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే తెలంగాణ జాగృతి.. ఇప్పుడు ఎవరి కోసం పనిచేస్తున్నారు..ఎవరి ఆశయం కోసం పనిచేస్తున్నారు%ొ%? అని కవితను మేడే రాజీవ్ సాగర్ నిలదీశారు. కెసిఆర్ ఉన్నారు కాబట్టే మేము జాగృతికి పని చేశాం ఇన్నాళ్లు కవితను కుర్చీపై ఉంచి తాము కింద ఉండి పని చేశామని, ఆమె ఏ పిలుపు ఇచ్చినా రాత్రింబవళు సక్సెస్ చేశామని మేడే రాజీవ్ సాగర్ అన్నారు. కెసిఆర్ ఉన్నారు కాబట్టే తామంతా తెలంగాణ జాగృతికి పని చేశామని తెలిపారు. ఆమె చెప్పిన ప్రతి పనిని చేసుకుంటూ ముందుకు వెళ్లిన తమను ఎందుకు పట్టించుకోవడం లేదని అడిగారు.కవిత మాటను నమ్మి ఆమె వెంట 18 ఏళ్లుగా అనేక మంది నడిచారని, వారందరి జీవితాలు ఏం కావాలని ప్రశ్నించారు. మఠం భిక్షపతి మాట్లాడుతూ.. 18 ఏళుగా కవితతో ప్రయాణం చేసిన తాము ఇవాళ బరువెక్కిన గుండెలతో మాట్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాక్షసపాలన సాగుతోందని మండిపడ్డారు. ఈ పాలన పోయి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న సందర్భంలో కెసిఆర్ వెన్నంటే ఉంటూ ఉద్యమాలు చేయాల్సిన కవిత.. కాంగ్రెస్, బిజెపికి ఊతమిచ్చేలా వ్యవహరిస్తున్న ఆమె తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.అనేక సందర్భాల్లో పస్తులుండి ఆమె చెప్పిన పనులు చేశామని%ొ% కానీ, ఇప్పుడు తమకు సమాచారం ఇవ్వకుండానే సొంత ఎజెండాతో నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఏనాడైనా తమ బాగోగులు కనుకున్నారా..?అని కవితను నిలదీశారు. ఇప్పటికీ అనేక మంది తెలంగాణ జాగృతి నేతలు ఇళ్లలో పూట గడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ఆమె తమకు ఇచ్చే గుర్తింపు..? అని ప్రశ్నించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు ఆర్థిక సాయమివ్వండి

(మొదటి పేజీ తరువాయి)
ఆమె కార్యాలయంలో కలిసి విజ్ఞప్తులు అందజేశారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్‌ల రీస్ట్రక్చర్, విద్యా సంస్థలకు కేంద్ర సాయం, ఇతర అంశాలపై చర్చించారు. తెలంగాణ చేపట్టిన కుల గణన సర్వేలో 56.33 శాతం బీసీలు, 17.43 శాతం ఎస్సీ, 10.45 శాతం ఎస్టీలు ఉన్నట్టు తేలిందని వివరించారు. అయితే విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదన్నారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించిందని వివరించారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు అంచనా వ్యయంగా ఉందన్నారు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21 వేల కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేసినట్టు తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 5 నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులుంటారని చెప్పారు. దాదాపు 2.7 లక్షల మంది విద్యార్థులు ప్రత్యక్షంగా లబ్ది పొందుతారని, ఇదే సందర్భంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. అందువల్ల ఈ స్కూల్స్ ను ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుందని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.
**లోన్లను రీస్ట్రక్చర్ చేయండి** :గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిన అప్పులకు సంబంధించిన లోన్లను రీస్ట్రక్చర్ చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.భేటి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని కోరినట్టు చెప్పారు. ఇందుకోసం లోన్ రీస్ట్రక్చరింగ్ చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే రాష్ట్రంలో పామాయిల్ పెద్ద మొత్తంలో సాగువుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకం సమస్యగా మారిందన్నారు. పామాయిల్ గెలలకు టన్నుకు రూ. 25 వేల కనీస మద్ధతు ధర కల్పించేలా దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి కోరినట్టు చెప్పారు. తద్వారా రాష్ట్రంలో పామాయిల్ సాగు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వివరించారు.

# జాతీయ విపత్తుగా పరిగణించాలి

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. ఈ సందర్భంగా వరద నష్టంగాపై ప్రాథమిక అంచన నివేదిక, వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని వివరించారు. కేంద్రం తక్షణమే సాయం అందించాలని కోరారు. ఆగస్టు 25 నుంచి 28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని వివరించారు. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ నష్టం జరిగిందన్నారు. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉందని అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైందని వివరించారు. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో మనుషులతో పాటు మూగ జీవులు, పశువులు ప్రాణాలు కోల్పోయాయన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులు, పంట పొలాలకు నష్టం వాటిల్లిందన్నారు.గతంలోనూ రాష్ట్రంలో భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కేంద్రం సహకరించలేదని గుర్తు చేశారు. గతేడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా భారీ నష్టం జరిగిందన్నారు. వరద నష్టం కింద రాష్ట్రానికి రూ.11,713 కోట్ల ఆర్థికసహాయం కోరినప్పటికీ%ొ% కేంద్రం నుంచి నిధులేమీ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకుండా%ొ% కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని గుర్తు చేశారు. దీంతో పరిస్థితులు చక్క దిద్దడంలో, పునర్నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తాయని అమిత్ షాకు వివరించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని గతంలో కోరిన రూ.11,713 కోట్లతోపాటు తాజాగా ప్రాథమిక అంచనా ప్రకారం%ొ% రూ.5,018 కోట్లు మొత్తం కలిపి రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం నేతత్వంలోని బృందం అమిత్ షాకు విజ్ఞప్తి చేసింది.

# బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి


(మొదటి పేజీ తరువాయి)
కర్నాటక, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉండగా.. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పరిపాలిస్తున్న విషయం విదితమే.
బిల్లులకు సమ్మతి తెలియజేసే విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు మూడు నెలల గడువు విధించటంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం విదితమే. అసలు రాష్ట్రపతికి గడువు నిర్దేశించే అధికారం న్యాయస్థానాలకు ఉన్నదా? అని ప్రశ్నిస్తూ.. దీనిపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టుకు ముర్ము సూచించారు. దీంతో రాష్ట్రపతి రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు సీజేఐ బి.ఆర్ గవాయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఈ రిఫరెన్స్‌పై న్యాయస్థానం కేంద్రం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు జులైలో నోటీసులు జారీ చేసింది. అయితే రాష్ట్రపతి రిఫరెన్స్‌పై జరిగిన విచారణ సందర్భంగా ఈ మూడు రాష్ట్రాలూ తమ వాదనలను వినిపించాయి. ప్రజల అభీష్టాన్ని గవర్నర్ల ఇష్టాయిష్టాల బలిపీఠానికి వదిలేయలేమని స్పష్టం చేశాయి. గవర్నర్ వంటి ఉన్నత రాజ్యాంగ అధికారం బిల్లులను ఆమోదించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని రాష్ట్రా లు భావించాలని కేంద్రం కోరుకుంటే.. అదే మర్యాదను ఉన్నత రాజ్యాంగ అధికారం కలిగిన శాసన సభలకూ విస్తరించాలని మూడు రాష్ట్రాలు కోరాయి

# జిఎస్‌టి 2.0తో దేశాభివృద్ధి రెట్టింపు

(మొదటి పేజీ తరువాయి)
జీఎస్టీ లో చేపట్టిన సంస్కరణలు, కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అంటే దసరా ఉత్సవాలు మొదటి రోజునుంచి అమలు లోకి వస్తాయని మోదీ అన్నారు. బీహార్ లో అతి ముఖ్యమైన పండుగల్లో ఛాత్ పండుగ ఒకటి. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరుగనున్నాయి. కాగా, దీపావళి, దసరా నవరాత్రులు దేశవ్యాప్తంగా జరిగే పండుగలు. సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గించే విధంగా జిఎస్టీ విధానంలో సంస్కరణలు చేపట్టి కేవలం రెండు స్లాబ్ ల విధానంపై జిఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్న మర్నాడు ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సామాన్యులపై అధిక పన్నులు విధించి వారి జీవితాలను దుర్భరం చేశాయని ప్రధాని విమర్శించారు.వ్యవసాయం, వ్యవసాయానికి సంబంధించిన వస్తువులు, సామాన్యులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఔషధాలపై ఇక ముందు ధరలు తగ్గనున్నాయని ఆయన అన్నారు. జీఎస్టీ సంస్కరణలను దేశ ఆర్థికవ్యవస్థకు పంచరత్న(ఐదు రత్నాలు)గా పోల్చారు. సరళమైన పన్నువ్యవస్థ, పౌరులకు మెరుగైన, నాణ్యమైన జీవనం, దేశంలో వృద్ధికి ప్రోత్సాహం, పెట్టుబడులు పెంచడం ద్వారా ఉద్యోగాలను ప్రోత్సహించడం, వ్యాపారాలను సులభతరం చేయడం ద్వారా దేశంలో ఫెడరల్ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పంచరత్నాలుగా పేర్కొన్నారు. భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపేందుకు తదుపరి తరం సంస్కరణలను చేపట్టడం కీలకమని ప్రధాని తెలిపారు. బుధవారం జీఎస్టి కౌన్సిల్ ఆమోదించిన సంస్కరణల వల్ల సామాన్యులకు అవసరమైన రొట్టెలు, పరాటా నుంచి, కొబ్బరినూనెలు, ఐస్ క్రీమ్ ల నుంచి టీవీల వరకూ వినియోగవస్తువుల ధరలు తగ్గుతాయి. జీవిత, ఆరోగ్య బీమాపై పన్నులు పూర్తిగా తొలగిపోతుందని పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

### ... తాటికొండ శివాలయంలో ఘనంగా గణపతి పూజలు






**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** గణపతినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తాటికొండ గ్రామంలో గల శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ముందు బుధవారం భక్త మండలిసభ్యులు గణపతి పూజలు ఘనంగానిర్వహిం చారు.గణపతి విగ్రహం ముందు అన్న ప్రసాద దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ అన్నదాన కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. వినాయక భక్త మండలి చైర్మన్ చల్లా సంపత్ రెడ్డి,కుసుమ రమేష్, కీసరి రాంరెడ్డి, శేఖర్, రవి, భక్తులు తదితరులు పాల్గొ న్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి :టిడిపి





**చింతకాని/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** చింతకాని మండలం లచ్చగూడెం మరియు నేరడ గ్రామాల్లో పత్తి మరియు పెసర పూర్తిగా దెబ్బతిన్న పంటలను చింతకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలాల్లో పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటరీ పార్టీ అడ హగ్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం గురువారం మాట్లాడుతూ తుఫాన్ల భారీ వర్షాలకు కారణంగా జిల్లాలో పత్తి పెసరవేసిన రైతులు దారుణంగా దెబ్బతిన్నారని కోతకు వచ్చిన పెసర పూర్తిగా సర్వనాశనం అయిపోయి భోజరాలైందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు చేత సర్వే చేపించి రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కోరారు తరువాత చింతకాని మండల వ్యవసాయ అధికారి మానస కి ఫోన్ చేసి తక్షణమే పంటల నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేసే విధంగా కోరినారు మరియు జిల్లా తెలుగు రైతు జిల్లా నాయకులు మందడపు సుధాకర్ మాట్లాడుతూ నష్టపోయిన పెసర పంటను మార్పిడి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే దెబ్బతిన్న పెసర పంటకు ఎకరాకు 15000 రూపాయలు అలాగే పత్తి పంటకు 20 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని అలాగే పంట బీమా పథకాన్ని అమలు చేసి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా సహాయం అందే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే నష్టపోయిన బాధిత రైతులను కౌలు రైతుల సమస్యలను వినడం జరిగినది అనంతరము పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చింతకాని తాసిల్దార్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు బోనకల్ మండల టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చింతకాని మండల టిడిపిమాజీ అధ్యక్షులు నున్న తాజుద్దీన్ ఉపాధ్యక్షులు నమ్మక రామారావు మండల రైతు నాయకులు పెంట్యాల రామారావు సీనియర్ నాయకులు న నక గోపాలరావు గంట సత్యనారాయణ గురజాల మాధవ తాళ్లూరు శేషయ్య తాళ్లూరి రాము ముప్పాళ్ళ కోటయ్య దాసరి లక్ష్మీ నరసయ్య కిషోర్ చౌదరి పగిడిపల్లి పానకాలు ఏసు పోగు రాంబాబు ముప్పాళ్ళ కోటయ్య కొనకంచి లక్ష్మీనారాయణ సురేషు తదితర రైతులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకున్నాం...

## మంత్రి పొంగులేటి.



**ఖమ్మం/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల(జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. వీరి రాకతో గ్రామ స్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామపరిపాలనాధికారులను నియమిస్తున్నామన్నారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించ గలుగుతామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని, గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7 వేల మందికి శిక్షణ ఇవ్వడం, అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయినట్లు వివరించారు. 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తి చేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు.

# అమృతరావు తండ్రికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి. కె ఆర్ నాగరాజు జంగా రాఘవరెడ్డి నివాళులు



**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు గంగారపు అమృతరావు తండ్రి గంగారపు ఆదాము మృతి చెందగా, గురువారం ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి. కె ఆర్ నాగరాజు జంగా రాఘవరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి టీ పీసీసీ ఉపాధ్యక్షులు నమిల్ల శ్రీనివాస్ మృతదేహానికి నివాళులు అర్పించారు. భౌతిక కాయం మీద కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రొండి రాజు, మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, సన్నీ, గ్రామ పెద్దలు, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ గణపతి కాలనీలో గణపతికి ప్రత్యేక పూజలు

### . విగ్రహదాత బూరు మల్లికార్జున్ గౌడ్ - లక్ష్మి దంపతులు

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమకొండ భీమారంలోని లక్ష్మీ గణపతి కాలనీలో కాలనీ అధ్యక్షుడు మన్నెపు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహంవద్ద గురువారం రోజు న అర్చకుడు శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్ర మంలో విగ్రహదాత, కానిస్టేబుల్ బూరు మల్లికార్జున్ గౌడ్-లక్ష్మి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మన్నెపు వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా గణపతిని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నా రు.



హనుమకొండలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహి స్తున్న స్టేషన్ ఘన్పూర్ మండలంలోని కొత్తపెల్లి గ్రామా నికి చెందిన విగ్రహ దాత బూరు మల్లికార్జున గౌడ్ - లక్ష్మి దంపతులు గణేష్ విగ్రహం ఇప్పించడం జరిగింద ని అన్నారు. విగ్రహాదాత మల్లికార్జున్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసుల సహకారం కూడా మరువ లేనిది అన్నారు. అందరి సహకారంతో వినాయక విగ్రహం ముందు అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బూరు మల్లికార్జున్ గౌడ్ - లక్ష్మి దంపతులు, అంజలి, స్ఫూర్తి, బూరు వెంకటేశ్వర్లు-శ్రావణి దంపతు లు, బూరు నరసమ్మ, కాలనీ అధ్యక్షుడు అన్నెపు వెంకన్న,సభ్యులు చింతల చేరాలు, శ్రీను, విజయ్, సురేష్, పద్మాకర్, బాలాజీ సురేష్, సంపత్, జక్కుల రాజు, మహేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# అమృతరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**హనుమకొండ జిల్లా/ధర్మసాగర్, సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు అమృతరావు తండ్రి గంగారపు ఆదాం అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గంగారపు ఆదాం పార్ధివదేహానికి నివాళు లర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రతాప్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించడంతోపాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి కావలసిన ఎస్టిమేట్స్ ని తయారు చేయవలసిందిగా సంబంధిత శాఖను ఆదేశిస్తూ, గదుల నిర్మాణంతోపాటు కావలసిన సదుపాయాల గురించి కళాశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు మట్టితో తయారుచేసిన గణనాధుని తొమ్మిది రోజుల పూజ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విద్యార్థులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం గణనాథుని ఆశీస్సులు విద్యార్థులతో పాటు నర్సంపేట ప్రజల పైన కూడా ఉండాలని కోరుకున్నానని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆసక్తితో పాటు మేనేజ్మెంట్ స్కిల్స్ ని కూడా పెంపొందిస్తాయని, విద్యార్థులకు ఏ అవసరం ఉన్న నేను ముందుంటానని, తెలంగాణ ప్రభుత్వం కూడా విద్యా విషయంలో ముందు చూపు ధోరణితో ఉందని, రాబోయే రోజులలో విద్యకి అధిక ప్రాధాన్యం ఇవ్వదలుచుకుందని తెలియజేస్తూ నర్సంపేటకు కావలసిన విద్యాపరమైన ఏ అవకాశాన్ని వదులుకోనని ఏ చిన్న అవకాశం దొరికినా దాని అందుపుచ్చుకొని ముందుకు తీసుకెళ్తానని అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి నర్సంపేటకు కావలసిన విద్యాపరమైన అవకాశాలను ఇంకా మెరుగుపరుస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలతో గణనాధుని యొక్క నిమజ్జనాన్ని కొనసాగించారు.

# గురుపూజోత్సవం సందర్బంగా గురువులకు సన్మానం




**బయ్యారం/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా అందించిన సేవల స్ఫూర్తిని మననం చేసుకుంటూ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు విల్ పవర్ యూత్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా గురుపూజోత్సవం సందర్బంగా మండలంలోని నర్సాతండ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బావ్ సింగ్, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ అంగన్వాడి ఉపాధ్యక్షురాలు సుమిత్ర లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మంగునాథ్ రాథోడ్, ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి సాయికుమార్, శ్రీకాంత్, రవి, వీరన్న, మంగిలాల్, గాంధీ, తండా పెద్దలు, లక్ష్మణ నాయక్,మల్సూర్ నాయక్,గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత కుమారి,గ్రామపంచాయతీ సిబ్బంది హరి పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల్లో ఫుడ్ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.ధర్మేందర్



**బయ్యారం/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** గణపతి నవరాత్రి ఉచ్చావాల్లో తయారు చేసే లడ్డు, పులిహోర అన్న దానం ల్లో ఫుడ్ నాణ్యత ప్రమాణాలు పరించాలనిజిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.ధర్మేందర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు గ్రామాలలో ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించడం జరిగింది, ప్రస్తుతం గణేష్ నవరాత్రి ఉత్సవాలు నడుస్తున్న నేపథ్యంలో లడ్డూలు, పులిహోర ప్రసాదాలు, నాణ్యతను పరిశీలించారు, గణేష్ ఉత్సవ కమిటీలు ప్రసాదాలు పులిహోరాలు తయారు చేయు సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సంబంధిత నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది,తద్వారా భక్తులు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉంటారని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.ధర్మేందర్ సూచించారు, డోర్నకల్, కురవి, గార్ల, బయ్యారం, కేసముద్రం, గూడూరు మహబూబాబాద్ మండలాలలో పర్యటించి సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఏదైనా హోటల్స్, బేకరీస్, స్వీట్ షాప్స్, రెస్టారెంట్స్, కిరాణా షాప్, తదితర షాపులలో ఏదైనా కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తేవాల్సిందిగా ఫుడ్ ఇన్స్పెక్టర్, వి.ధర్మేందర్, 9000284353 ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరని కోరారు.

## హనుమంతుడికి పంచలోహ గద బహుకరణ



**బయ్యారం/సెప్టెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** హనుంతుడికి తమ మొక్కు చెల్లించేందుకు శ్రీ కోదండ రామాలయంలోని హనుమంతుడికి పంచలోహ గదను బయ్యారం మండల కేంద్రం కాకతీయ నగర్ కాలానికి చెందిన నంబూరి రామకృష్ణ, సరస్వతి దంపతులు ఆలయ కమిటీ వారికి అందించారు.ఈ సందర్భంగా రామాలయ అర్చకులు సుదర్శనాచార్యులు గద బహూకరణ దాతలకు,ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆ కుటుంబ సభ్యులకు ఘనంగా ఆహ్వానం పలికి,పూజలు నిర్వహించి గదను హనుమంతునికి బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గాధె కృష్ణారెడ్డి,పెద్దినేని వెంకటేశ్వరరావు,కొల్లా వెంకటేశ్వరావు,వైయస్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,నంబూరు మధు,ఎల్లావుల మల్లయ్య, వేమిశెట్టి కోటేశ్వరరావు,పుట్టకుంట సత్తిబాబు,నంబూరి వెంకటపిచ్చయ్య, తిరుపతి రావు,సోమిరెడ్డి,బుచ్చయ్య,పాండవుల లింగయ్య,తిరుపతి, మాధవరావు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు బతకాలంటే..యూరియా కావాలంటూ..


## బయ్యారం రోడ్డుపై రైతుల రాస్తారోకో

### భారీగా స్తంభించిన ట్రాఫిక్.



**బయ్యారం/ సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని రైతులకు యూరియా సరఫరా కాకపోవడంతో గురువారం సొసైటీ ఎదురుగా ఉన్న ఇల్లందు - మహబుబాబాద్ ప్రధాన రోడ్డుపై రైతులు, మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుకు అడ్డంగా పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు.రైతు బతకాలంటే యూరియా కావాలంటూ మొక్కజొన్న బతకాలంటే... యూరియా కావాలంటూ..పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో ను విరమింపచేసేందుకు ఎస్సై తిరుపతి రైతులకు ఎంత నచ్చచెప్పినప్పటికీ రెండు గంటలపాటు హైవే రోడ్డుపైనే రైతులు నిరసన వ్యక్తం చేయడంతో, రోడ్డుపై అటు ఇటు వైపుగా వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడి ట్రాఫిక్ కిలోమీటర్లు మేర స్తంభించింది. యూరియాను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని,తమ పంటలను కాపాడాలని ఎస్సైని రైతులు వేడుకున్నారు.ఎస్సై మాట్లాడుతూ రైతులకు యూరియా వచ్చే విధంగా కృషి చేస్తానని ధర్నా విరమింప చేయమని,పలుమార్లు నిరసనలో పాల్గొన్న రైతులను కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బయ్యారం, ఇర్సులాపురం,వెంకట్రాంపురం,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ పిల్లలతో ముచ్చటించిన టీజిఐడీసి చైర్మన్ మువ్వా





**సత్తుపల్లి/సెప్టెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో 4వ వార్డు లో ఉన్న అంగన్వాడి సెంటర్ కు వెళ్లి పిల్లలతో సరదాగా టీజిఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు పిల్లలకు ఇస్తున్నటువంటి పోషకాహార విషయాల గురించి అంగన్వాడి టీచర్ తో మాట్లాడి ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ , 17వ వార్డు వేములపల్లి మధు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో అమ్మఒడి 102 సేవలకు ప్రజల ప్రశంసలు

- గర్భిణీలకు వరంగా మారిన అమ్మఒడి %- 102
- %ఇంటి ముందే ఆగి ఆస్పత్రికి చేర్చే సదుపాయం
- చెక్ అప్ అయ్యాక సురక్షితంగా తిరిగి ఇంటికి
- తల్లి, శిశువుకు ఉచిత రవాణా %-% 24 గంటల సేవ
- రాత్రివేళల్లోనూ అందుబాటులో ఉండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**హనుమకొండ బ్యూరో/సెప్టెంబర్4( జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి %-% 102 సేవలను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. 2017లో ప్రారంభమైన ఈ సేవ ఇప్పటి వరకు వేలాది గర్భిణీ స్త్రీలకు వరంగా మారింది. ఒకప్పుడు గర్భిణీలు చెక్ అప్ కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. 102 వాహనాలు ఇంటి వద్దకే వచ్చి వారిని ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్యులు చెక్ అప్ చేసిన తర్వాత తిరిగి సురక్షితంగా ఇంటి వద్దకే చేర్చుతున్నాయి. ప్రసవం అయిన తర్వాత తల్లి, శిశువును కూడా ఎప్పుడైనా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ఇంటి వద్దకు చేర్చే విధంగా ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుండి రాత్రివేళల్లో కూడా ఈ సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా 102 మేనేజర్ మండ శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "ఈ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోంది.



102 ప్రభుత్వ వాహనం

గర్భిణీలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా 102 వాహనాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి" అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్ కూడా హనుమకొండ జిల్లాలో అమ్మఒడి సేవలు అద్భుతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

### పరకాల మండలం వరికోలు గ్రామానికి చెందిన సంధ్య మాట్లాడుతూ

ప్రతి నెల చెక్ అప్ కోసం 102 అమ్మఒడి వాహనాన్ని వినియోగించుకున్నాను. ప్రతిసారి మా ఇంటి ముందుకు వచ్చి నన్ను హాస్పిటల్‌కి తీసుకువెళ్లి చెక్ అప్ చేసిన తర్వాత మళ్లీ మా ఇంటి దగ్గర దింపారు. నేను జీఎంహెచ్ హాస్పిటల్‌లో డెలివరీ అయ్యాను. మా పాపను, నన్ను, మా సామాను సురక్షితంగా మా ఇంటి వద్ద దించారు. ఈ సేవలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు.

అధికారులు గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా ఈ అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. శిశువులకు టీకాలు వేయించుకునేందుకు కూడా 102 వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు.



102 లో తరలిస్తున్న బాలింత

### హనుమకొండ జిల్లా 102 మేనేజర్ మడ శ్రీనివాస్ మాట్లాడుతూ



102 మేనేజర్ మడ శ్రీనివాస్

"ఎప్పుడైనా 102కి కాల్ చేస్తే వాహనం ఇంటి వద్దకే చేరుకుంటుంది. ఈ సేవల వల్ల ప్రైవేట్ వాహనాలకు డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# ఘనంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామపంచాయతీ వద్ద యూత్ సభ్యులు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలునిర్వహించారు.గురువారం అర్చకులు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజాకార్యక్రమాలలో పాల్గొని తాము కోరిన కోరికలు నెరవేరాలని గణనాధుడుని వేడుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం గణనాధున్ని డప్పు చప్పులతో, మంగళ వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత శాగ శ్రీనివాస్-రాధిక దంపతుల కూతురు శాగ రవళి, గణపతి మండప నిర్వహణ సభ్యులు తాటికొండ రమేష్, పులిగిల్ల రాజు, తెల్జూరి దశరథం, మహేశ్వరం మధు, మహేశ్వరం బ్రహ్మం, పులిగిల్ల శ్రీనివాస్, తాటికొండ తరుణ్, తాటికొండ రామకృష్ణ, నారోజు సాయి, నారోజు శ్రీను, తెల్జూరి హర్షవర్ధన్, తెల్జూరి యశ్వంత్, ముంత అశోక్, ముంత అరవింద్, బూరుగు వరుణ్, బూరుగు చరణ్,ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ తాటికొండ రేణుక రమేష్,అంగన్ వాడి టీచర్ సంధ్య, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన సమావేశం

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,





**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్,మధుసూదన రాజు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ లతో కలిసి జిల్లాకు కేటాయించిన గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని (180) క్లస్టర్లకు గాను జిల్లాకు (163) మంది గ్రామ పరిపాలన అధికారులను కేటాయించడం జరిగిందని, అందులో స్థానిక అభ్యర్థులు (151) కాగా ఇతర జిల్లా నుండి (12 ) మందినీ కేటాయించారని, వారికి పూర్తి అవగాహన కల్పించి ప్రభుత్వ సూచనలు,నిబంధనల మేరకు ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు పరిశీలించి, వారి నుండి ఆప్షన్స్ ఫారాలను స్వీకరించడం జరిగిందన్నారు, సెప్టెంబర్5, శుక్రవారం ముఖ్యమంత్రి చేతుల ద్వారా ఉత్తర్వుల ఆర్డరు, అందజేయడం జరుగుతుందని, అందుకుగాను జిల్లా అభ్యర్థుల కోసం ఉదయం 6 గంటలకు కలెక్టర్ కార్యాలయ నుండి మూడు ప్రత్యేక బస్సుల ద్వారా అభ్యర్థులను తరలించడం జరుగుతుందని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవ రెడ్డి, సిబ్బంది సునీల్ కుమార్, ఖయ్యూం, గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు






**సత్తుపల్లి/సెప్టెంబర్ 4(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఉన్న మిరాకిల్ మైండ్ పాఠశాల ఆవరణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 5 ముందస్తుగాఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించి ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.పాఠశాల చైర్మన్ డెన్ని ఇస్రాయెల్,
పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకుజాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా సర్వేపల్లి జయంతి.ఆచార్యుడిగా అనేక ప్రముఖ విద్యా సంస్థల్లో సేవలు,స్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలుఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయన తెలుగు వారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న ఏటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని
మనసావాచాకర్మనా నమ్మి, ఆచరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారాయన. ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదే. అలాంటి బోధనావృత్తికి తలమానికంగా నిలిచిన సర్వేపల్లి గురించి క్లుప్తంగా..
సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీ. దూరంలోని తిరుత్తణిలో జన్మించారు. ఇది తిరుపతి సమీపంలో ఉంది. ఆయన తల్లిదండ్రులు సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ. వీరాస్వామి నాటి జమీందారీ వద్ద తహసిల్దార్‌గా పనిచేసేవారు. వీరి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యం, పాఠశాల ,విద్యాభ్యాసం తిరుత్తణి, తిరుపతిలోనే గడిచిపోయాయి. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# కురవి మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను, ఆసుపత్రి ని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీలు





**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా లోని కొరవి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం ఆకస్మికంగి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని పరిసరాలు, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు ,టాయిలెట్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, లను పరిశీలించి ల్యాబ్లో పిల్లలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విధానాన్ని (కంప్యూటర్ తరగతులను) ఆయన పరిశీలించారు,

ప్రభుత్వం కల్పించిన డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్, ఇంటెలిజెన్స్ తరగతులను ఉపయోగించి విద్యార్థినీల యొక్క ప్రతిభలను వెలికి తీయాలన్నారు, సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు,

స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన వేడి ఆహారాన్ని అందించాలని, పిల్లలకు వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచాలని, అలాగే ఉపాధ్యాయుల బయోమెట్రిక్ విధానం ద్వారా తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,

భోజనం సిద్ధం చేసే సిబ్బంది సరియైన పద్ధతులను పాటిస్తూ, భోజనం సిద్ధం చేసి, శుభ్రంగా వడ్డించాలని సూచించారు,

నూతనంగా నిర్మించే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సాధారణ ప్రసవాల వివరాలు, స్టోర్ గది, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు,

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో జరిగే వైద్య కార్యక్రమాలు శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, ఏఎన్ఎం,ఆశా, అంగన్వాడి, కార్యకర్తలు కలిసి సమిష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసి





వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమాల శాఖ ల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు, కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, మండల వైద్యాధికారి విరాజిత, తదితరులు ఉన్నారు.

# వైద్య శాఖ కు అద్దె వాహనం కావలెను

## జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్

**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్4(జర్ణలిస్ట్ వార్త):** జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాలియేటివే విభాగంలో (ఉపశమన సంరక్షణ) పనిచేయుటకు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడే విధంగా ఉన్న అద్దెకు వాహనము వినియోగించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనైనదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వాహనం జిల్లాలోని అన్ని మండలంలలో గ్రామాలలో తిరగవలసి ఉంటుందని దీనికై నెలకు రూపాయలు 50,000 చెల్లించబడునని నెలకు 2500 కిలోమీటర్లు తిరగవలసి ఉంటుందని,అన్నారు.అందుకుగాను మారుతి ఈకో వాహనం ఏసితో యుక్తంగా పోలిన వాహనం, వాహనంలో స్ట్రెక్చర్ ఆక్సిజన్ సిలిండర్, బేసిక్ ఫిజియో ఈ ట్రీట్మెంట్ ఉండాలని, ముగ్గురు లేదా నలుగురు కూర్చునే విధంగా సీటింగ్ ఉండవలెనని (డ్రైవర్ కాకుండా), వాహనం ఎమర్జెన్సీ సమయాల్లో డ్యూటీ ముగిసిన పిదప కూడా అవైలబుల్ గా ఉండాలని, వాహనంకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చబడి ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు తేదీ 15-09-2025, 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవలసిందిగా తెలిపారు.

# గణపతి నవరాత్రుల పూజా కార్యక్రమం లో పాల్గొన్న కొండపల్లి బ్రదర్స్



**కల్లూరు/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** గణపతి నవరాత్రుల కార్యక్రమం పురస్కరించుకొని ముగ్గు వెంకటా పురం పంచాయతీ బొడ్రాయి సెంటర్ నందు ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస్ రావు, కొండపల్లి రాధా కృష్ణ.ఈ కార్యక్రమం లో ముగ్గు వెంకటాపురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట/సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు నర్సంపేట, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుంది అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆర్డీవో ఉమారాణి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, టీ పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి ,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు పంబి వంశీకృష్ణ , మాదాసి రవి తదితరులు పాల్గొన్నారు.

# డాన్ బోస్కో పాఠశాల పినపాకలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు

**తల్లాడ/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** డాన్ బోస్కో పాఠశాల పినపాక తల్లాడ మండలంనందు గురువారం ఘనంగా ముందస్తుగానే ఉపాధ్యాయ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలలోని ప్రథమ భాగంలో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని -విద్యార్థులు తమ ప్రియతమ ఉపాధ్యాయులను మైమరిపించే పాఠ్యాంశ బోధనాలను నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు బోధించారు. ఈ విధంగా వారు తమ ఉపాధ్యాయుల పట్ల తమ యొక్క ప్రేమను, అభిమానమునుమరియు గౌరవమును చాటుకున్నారు. ఈ సంబరాలలోని ద్వితీయ భాగంలోలి బాల బాలికలు మనసులను దోచుకునే వివిధ నృత్యాలను ప్రదర్శించి తమ ప్రతిభలను వ్యక్తపరిచినారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ గారైన ఫాదర్. ప్రదీప్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్.




రాజీవ్ , డీన్ ఫాదర్. డేవిడ్ సుందర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో పాఠశాలలోని 52 మంది బోధన- బోధనేతర సిబ్బందిని వ్యక్తిగతంగా సన్మానించి వారికి బహుమతులను అందజేశారు. తన సందేశంలో ముఖ్య అతిథులు ఫాదర్ ప్రదీప్ రెడ్డి పాఠశాల బోధన సిబ్బందిని సన్మానిస్తూ, వారి కృషిని మరియు అంకిత భావాన్ని గుర్తుచేసి ప్రశంసించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు స్పూర్తిగా ఉండాలని వారి వారి బాధ్యతలను గుర్తు చేశారు.





ఈ పండుగలోని తృతీయ భాగంలోలి పాఠశాల బోధన-బోధనేతర సిబ్బంది అందరు పసందైన రుచులతో కూడిన విందులో పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం.. నిందితుడికి 22 ఏళ్ల జైలుశిక్ష

నల్లగొండ**సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**
నల్లగొండ జిల్లాచండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన నిందితుడు తిప్పర్తి యాదయ్య మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు తల్లి 2016 డిసెంబర్ 18వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్న గౌడ్ తెలిపారు. విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా గురువారం కోర్టు అత్యాచారం కేసుల కోర్టు నిందితున్ని దోషిగా నిర్ధారించి, వివిధ సెక్షన్ల కింద చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.25 వేల జరిమానా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35 వేల జారీనామా విధించారు.బాధితురాలికి రూ.10 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పూర్తి సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రమేష్ కుమార్ సిఐ, భాస్కర్ రెడ్డి యస్.ఐ, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన నల్గొండ డిఎస్పి, కే శివరాంరెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ వెంకన్న,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సిడిఓ రామాంజనేయులు అధికారులు,లీగల్ ఆఫీసర్ భరోసా సెంటర్ కె.కల్పన, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## గణేష్ నిమజ్జనానికి 30వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..

హైదరాబాద్ **సెప్టెంబర్4 (జర్నలిస్ట్ వార్త):**
నిమజ్జనానికి భారీ బందోబస్తు హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ జోన్ల వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో అధికారులకు వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాలు చేసిన విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఆయా మండపాల నిర్వాహకులతో సమావేశమై మార్గనిర్ధేశం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ విభాగాల నుండి దాదాపు 19,000 మంది, జిల్లాల నుండి 8,500 మంది పోలీసులు, 42 ప్లాటూన్లు, 10 సీఏపీఎఫ్ కంపెనీలు, ఆక్టోపస్ బృందాలను నిమజ్జనం బందోబస్తుకు వినియోగించనున్నారు. మొత్తం 30,000మంది పోలీసులను వినాయకుడి నిజ్జనానికి వినియోగిస్తున్నారు. వీటికి తోడు నిమజ్జన ఊరేగింపులను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత స్టిక్కర్లతో పర్యవేక్షించనున్నారు. నగరంలోని 10,900 గణేష్ మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చారు, వీటిని నిర్వాహకులు త్వరగా నిమజ్జనం చేసేలా సమయం ఇచ్చారు, వాటికి జియో ట్యాగింగ్ చేయడంతో నిమజ్జనం త్వరగా పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జక్కంపూడి యూత్



**తల్లాడ/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , గోవింద శ్రీను, జక్కంపూడి చంద్రశేఖర్,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, సామినేని రామప్పారావు జక్కంపూడిరమేష్, సొసైటీ డైరెక్టర్ అనంత రాములు, బిల్లుపాడు గణేష్ భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉత్తమ గురువులకు ఘన సన్మానం



**వర్ధన్నపేట /సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):**
గురుపూజోత్సవం దినాన్ని పురస్కరించుకోని మండలంలో ఉత్తమ గురువులుగా 15మందిని ఎంపిక చేసి గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కా ర్యాలయంలో ఉత్తమ గురువులను ఎంపిడివో వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి మామునూరి శ్రీధర్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది చాల పవిత్రమైనదని విద్యార్థులను చిన్ననాటి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఉపాధ్యాయులు చదువుతో పాటు నేటి సమాజనానికి జనరల్ నాలేడ్జ్ అందించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా దోహదపడాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏ సమ్మిరెడ్డి, బి సాంబయ్య, బి రమేష్, వి సుజాత, ఆర్ రాజేశ్వర్రావు, ఎం శ్రీనివాస్, వి శేఖర్, వి సతీష్ కుమార్, వీరస్వామి, వి సత్యప్రకాష్, ఎస్ భాస్కర్, జి శివకుమార్, ఎం జాన్సీరాణి, టి శ్రీనివాస్, టి రజిత, భారతిలను అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సన్మానించరు

# ఘనంగా గురుపూజోత్సవం



**వర్ధన్నపేట/సెప్టెంబర్4(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురవారం ఘనంగా గురుపూజోత్సవం కార్యాక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవం తో శాలువలతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు అన్నమానేని మోహన్రావు. బొజ్జ సురేందర్, పాఠశాల పూర్వ చైర్మన్ బాల్యా రమేష్లు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎన్ రవీందర్, బ్యూలా బేట్రిస్, రాజకుమార్, ఎండి రహిం, టి శ్రీనివాస్, జి సురేష్, పూర్వ ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్లను గౌరవించి ప్రత్యేకంగా శాలువలతో సన్మానిం చారు ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యాక్రమాలు ప్రదర్శించారు. గ్రామ ప్రముఖులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రత్యేకంగా బముమతులు అందజేశారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాకరం అందిస్తామని హామీ ఇచ్చారు.